

మంత్రి తుమ్మల నాగేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఖమ్మం పోలీస్ అధికారులు


# సూర్య

దిన పత్రిక

www.suryaa.com

18వ వసంతంలోకి...

గురువారం 2, జనవరి 2025 | 8 పేజీలు









## పతంగుల మాంజాలతో...

# మజాకులేలా..!

### మంజాదారం గొంతుకు తగిలి ఒకరి పరిస్థితి విషమం

**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్ )-** కొన్ని సరదాలు కొందరి ప్రాణం మీదకు తెస్తున్నాయి... ఏ సరదా అయినా ఉల్లాసానికి... ఉత్సాహానికి కారణం కావాలి... కానీ, మరొకరి ప్రాణం మీదకు తెచ్చేదిగా ఉండకూడదు. ప్రభుత్వం ఎప్పుడో నిషేధించిన చైనా పతంగుల మాంజాలను కొందరు ప్రబుద్ధులు దొడ్డిదారిన దిగుమతి చేసుకొని వ్యాపారం చేస్తున్నారు. ఈ మాంజాల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని ఒకవైపు మొత్తుకుంటున్నా... ఇదేమి పట్టనట్లుగా కొందరి వ్యవహార శైలి ఉంది. ఇందుకు బలం చేకూర్చే ఘటనే ఒకటి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రామవరంలో బుధవారం చోటు చేసుకుంది.

2వ పేజీలో...



## నేడు జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన

### సాయంత్రం ఆరుగంటల నుంచి రాత్రి తొమ్మిది గంటల వరకు క్యాంప్ కార్యాలయంలో అందరికీ అందుబాటులో...

**ఖమ్మం సూర్య న్యూస్:** తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గురువారం జిల్లాలో పర్యటించనున్నారు. ఈ మేరకు పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా సాయంత్రం ఆరుగంటల నుంచి రాత్రి తొమ్మిది గంటల వరకు ఖమ్మంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సరం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, ప్రజలకు, పుర ప్రముఖులకు అందుబాటులో ఉంటారని తెలిపారు.

## మంత్రి తుమ్మలను కలిసిన డి ఎం హెచ్ ఓ కళావతి బాయి



**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:** రాష్ట్ర వ్యవసాయ శాఖ, మార్కెటింగ్, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరావు న జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ బి.కళావతిభాయ్ మర్యాద పూర్వకంగా కలిశారు. బుధవారం నూతన సంవత్సరం పురస్కరించుకొని మంత్రి తన క్యాంపు కార్యాలయంలో ఉండగా వైద్య అధికారి కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. డాక్టర్ రాజశేఖర్ గౌడ్ పాల్గొన్నారు.



2లో

పెద్దమ్మతల్లిని దర్శించుకున్న జిల్లా జాయింట్ కలెక్టర్




## సాయుధ పోరాట యోధురాలు కమలాదేవి మహిళాలోకానికి ఆదర్శం - ఎమ్మెల్యే కూనంనేని

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, సూర్య (మేజర్ న్యూస్ )-** తెలంగాణా సాయుధ పోరాటంలో వీరోచితంగా పోరాడిన ఆరుట్ల కమళాదేవి మహిళాలోకానికి, నేటితరం కమ్యూనిస్టులకు ఆదర్శమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. మాజీ శాసనసభ సభ్యురాలు, తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, మహిళా సమాఖ్య మాజీ నాయకురాలు ఆరుట్ల కమళాదేవి 24వ వర్ధంతి సందర్బంగా ఎమ్మెల్యే క్యాంపుబకార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ 1952 తొలి ఎన్నికలలో ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గం నుండి అత్యధిక మెజారిటీతో గెలిచారని, వరుసగా 1971 వరకు ఆలేరు నుండి శాసనసభ్యులుగా ప్రజాగళం విప్పారన్నారు. 1964 పార్టీ చీలిక సందర్భంగా %ఎజూఅ% శాసనసభా పక్ష నాయకురాలుగా బాధ్యత నిర్వహించారని,2001 జనవరి 1 న తుదిశ్వాస విడిచారని తెలిపారు.ఆమెను ఆదర్శనంగా తీసుకొని ప్రజాపోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, నాయకులు నెరేళ్ల రమేష్, మాచర్ల శ్రీనివాస్, బోయిన విజయ్ కుమార్, పి.సత్యనారాయణ చారి, గుత్తుల శ్రీనివాస్, మిరియాల రాము యూసుఫ్, ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం డిపోలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు




**కొత్తగూడెం టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్ )-** జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు సందర్భంగా కొత్తగూడెం డిపో ఆధ్వర్యంలో డ్రైవర్లకు ,సంస్థ డిపో సిబ్బందికి అవగాహన కార్యక్రమంను ఏర్పాటు చేశారు . ఈ కార్యక్రమానికి కొత్తగూడెం వన్ టౌన్ ఎస్ఐ రాకేష్ , డిప్యూటీ రీజినల్ మేనేజర్ మెకానికల్ భవాని ప్రసాద్ హాజరై రోడ్డు భద్రత యొక్క ప్రాముఖ్యత , ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రోడ్డు నియమాలు పాటించాలని , సురక్షితంగా డ్రైవింగ్ చేయాలని తెలిపారు. ఈ నెల రోజులు వివిధ కార్యక్రమాల ద్వారా డ్రైవర్లకు , ప్రయాణికులకు అవగాహన కార్యక్రమాలు ఉంటాయన్నారు . ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ , సూపర్వైజర్లు, డ్రైవర్, కండక్టర్ లు , మెయింటెనెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# అన్నం పరబ్రహ్మ స్వరూపం



### అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు

**కొత్తగూడెం ,సూర్య (మేజర్ న్యూస్) -** కొత్తగూడెం పట్టణ పరిధి విజయ విఘ్నేశ్వర దేవాలయంలో ప్రతి బుధవారం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు పాల్గొన్నారు. ఆలయంలో అన్నదానం నిర్వహించే మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టి నిర్విరామంగా కొనసాగిస్తున్న సభ్యులు సమాజంలో మరిన్ని సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విజయ విఘ్నేశ్వర భక్త బృందం కొదుమూరి శ్రీనివాస్,పల్లపోతు.సాయి, అనూప్ ఖండేల్ వాల్, కేతేపల్లి అరుణ్ కిషోర్, నుకల ప్రవీణ్, ఉప్పల శ్రీనివాస్, జయప్రకాష్,బొబ్బాల. వెంకట్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపకార వేతనాల గడువు తేదీ పొడిగించాలి

### మైనారిటీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండీ యాకుబ్ పాషా



**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్) -** రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఈబీసీ విద్యార్థులు ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకునేందుకు గడువు తేదీని పొడిగించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎండీ యాకుబ్ పాషా బుధవారం నాడు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. ప్రతియేటా ఉపకార వేతనాల కొరకు సుమారు 12.5 మంది లక్షల విద్యార్థులు దరఖాస్తు చేసుకుంటారని 2024-25 సంవత్సరంలో ఫ్రెషర్స్ , రెన్యువల్ కలుపుకుని మొత్తం 7.75 లక్షల మంది విద్యార్థులు మాత్రమే ఉపకారవేతనాల కొరకు దరఖాస్తు చేసుకోవడం జరిగిందని ప్రభుత్వం గడువు తేదీని పొడగించనియెడల సుమారు 4 లక్షల మంది విద్యార్థులు నష్టపోయే ప్రమాదం ఉందని వాపోయారు. కావున పాలకులు తక్షణమే స్పందించి ఉపకార వేతనాల గడువును తేదీని పొడిగించాలని పేర్కొన్నారు.

# పతంగుల మాంజాలతో... మజాకులేలా...!!

మొదటి పేజీ తరువాయి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని చంద్రుగొండ మండలం గుర్రాయిగూడెం గ్రామానికి చెందిన ఏరువా కృష్ణారావు కొత్తగూడెం పట్టణంలోని హెరిటేజ్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. కొత్తగూడెం పట్టణం రామవరం దగ్గర ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా మాంజా దారం(పతంగి దారం) గొంతుకు భాగంలో తగిలి తీవ్ర రక్తస్రావం అయ్యింది. ఎంత ప్రయత్నించినా రక్తస్రావం ఏమాత్రం ఆగడం లేదు. చూస్తూ... చూస్తూనే కృష్ణారావు పరిస్థితి విషమంగా మారుతుండటంతో హుటాహుటిన కొత్తగూడెం పట్టణంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించే ప్రయత్నంలో కుటుంబ సభ్యులు ఉన్నట్లు సమాచారం.

## పెద్దమ్మతల్లిని దర్శించుకున్న జిల్లా జాయింట్ కలెక్టర్

**పాల్వంచ రురల్ ,సూర్య (మేజర్ న్యూస్ )-** కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి, "నూతన సంవత్సరమును పురస్కరించుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్ దంపతులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేకపూజలు నిర్వహించారు.పూజల అనంతరం దంపతులకు దేవస్థాన వేదపండితులు, అర్చకులు ఆశీర్వచనంతో పాటు అమ్మవారి శేష వస్త్ర ప్రసాదమును అందచేశారు.



## ఐఏఎల్ టేబుల్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన జిల్లా జడ్జ్ పాటిల్ వసంత్



**కొత్తగూడెం లీగల్ ,సూర్య (మేజర్ న్యూస్ )-** ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ ఆధ్వర్యంలో రూపొందించిన టేబుల్ క్యాలెండర్ , ప్యాకెట్ క్యాలెండర్ ను బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. బుధవారం లైబ్రేరియన్ హాల్లో జరిగిన క్యాలెండర్ ఆవిష్కరణలో ఆయన మాట్లాడుతూ న్యాయవాదులు రోజువారి తమ విధులను నిర్వహించుకునేందుకు అనుగుణంగా ఉందన్నారు. కోర్టు రోజువారి పని దినాలు, పండుగలు సెలవు మొదలైన వివరాలతో సమగ్రంగా ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ ఆధ్వర్యంలో రూపొందించటమ్ అభినందనీయమని అన్నారు. ఈ 2025 వ సంవత్సరంలో మీకు ,మాకు, మనందరికీ మంచి జరగాలని తద్వారా న్యాయవ్యవస్థ పట్ల ప్రజలకు నమ్మకం కలిగేటట్లుగా మన పని విధానం ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఐ ఏ ఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యలమోలు ఉదయ భాస్కరరావు మాట్లాడుతూ న్యాయవాదులు క్రమశిక్షణ, విలువలతో కూడిన పని విధానాన్ని అలవర్చుకొని బార్ అండ్ బెంచ్ సమన్వయంతో పని చేసుకోవాలని ఆయన అన్నారు .ఈ నూతన సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణలో జిల్లా న్యాయ సేవ అధికారి భానుమతి ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ బి రామారావు ,ఒకటవ ,రెండవ అదన పు జూనియర్ న్యాయమూర్తులు సుచరిత, సాయి శ్రీ, భద్రాచలం న్యాయమూర్తి శివ నాయక్, కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ, సీనియర్ న్యాయవాదులు పోసాని రాధాకృష్ణమూర్తి, ఊట్కూరి పురుషోత్తం ,పుల్లయ్య, సుధాకర్, ఐఏఎల్ రాష్ట్ర నాయకులు బాగా మాధవరావు ,మునిగడప వెంకటేశ్వర్లు ,ఉప్పు శెట్టి సునీల్ ,మనుబోతుల సత్యనారాయణ, జియా హుల్ హసన్ ,లక్కినేని వెంకట దుర్గారావు యస మౌనిక ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ సందు ప్రవీణ్ సాదిక్ పాషా ప్రతిభ దూదిపాల రవికుమార్ సీనియర్ , జూనియర్ న్యాయవాదులు పీపీలు తదితరులు పాల్గొన్నారు.

## కే.జి.ఎఫ్.సీ ఫుడ్ కోర్ట్‌లో నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేసిన బండారి



**కొత్తగూడెం అర్బన్ ,సూర్య (మేజర్ న్యూస్ )** - 35 వార్డులోని కొత్తగూడెం ఫుడ్ కోర్టు ప్రాంగణంలో మహిళ స్వయం సహాయక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన సంవత్సరం వేడుక సందర్భంగా స్థానిక కౌన్సిలర్ రుక్మాంగదర్ బండారి ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా బండారి మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రజలకు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని బండారి ఆకాంక్షించారు. నూతన సంవత్సరంలో మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండి మహిళా సాధికారత వైపు పయనించాలని కోరారు. కొత్త సంవత్సరం లో జిల్లా ప్రజల ఆశలు ఆకాంక్షలు నెరవేరాలని మరియు కొత్తగూడెం నియోజకవర్గం అన్ని రంగాల లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ రుక్మాంగదర్ బండారి మరియు కాళీ పటాన్, రజనీకాంత్ బండారి, మోహన్,నరసింహ,శ్రీను, మరి మహిళ స్వయం సహాయ సభ్యులు రూప బండారి, రాజ్యలక్ష్మి ,సృజన,జానకి, రజిత ,రాజేశ్వరి,అనిత, లక్ష్మి ,మంజుల ,వరలక్ష్మి,దివ్య, స్వర్ణ అనిత తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి వనమాకు నూతన సవంత్సర శుభాకాంక్షలు తెలిపిన కాపు సీతాలక్ష్మి



**కొత్తగూడెం అర్బన్ ,సూర్య (మేజర్ న్యూస్ )-** కొత్తగూడెం మాజీ మంత్రివర్యులు మాజీ ఎమ్మెల్యే , బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వనమా వెంకటేశ్వరరావు కు మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి బుధవారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు .వనమా నివాసములో శాలువా కప్పి బొకే అందించి కేక్ కట్ చేపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తగూడెం ప్రజలు అందరు సుఖ సంతోషాలతో ఉండాలని దేవుని కోరుకుంటూన్నా మన్నారు . వనమాకు శు భాకాంక్షలు తెలిపిన వారిలో రామవరం బి ఆర్ఎస్ నాయకులు ఎండి గౌస్, అవునురి చంద్రయ్య,ఎండీ ఖాజా భక్ష్,ఎస్కె షరీఫ్,ఎస్కె షమ్మిఉద్దీన్, ఎండి మజీద్, కొయ్యాడా శీను తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఉద్యమకారుడికి దక్కిన గౌరవం..

### భద్రాద్రి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా చీకటి కార్తీక్



**చుంచుపల్లి ,సూర్య (మేజర్ న్యూస్) –** ఇటీవల జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా చీకటి కార్తీక్ గెలుపొందారు. భద్రాద్రి కొత్తగూడెం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనకు వెన్నుదన్నుగా ఓట్లు వేసి గెలిపించిన యువతకు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు, శ్రేయోభిలాషులకు, స్నేహితలకు, హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లా యువతకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడం కోసం తనవంతు కృషి చేస్తానని తెలిపారు. జిల్లా పరిధిలో ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందేందుకు ప్రయత్నిస్తామని, ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. సామాన్యుడి సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని చీకటి కార్తీక్ తెలిపారు.

# మంత్రి తుమ్మలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సొసైటీ చైర్మన్ ఎల్లిన..



**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ ) –** నూతన సంవత్సర సందర్భంగా బుధవారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, చేనేత, కోపరేటివ్ టెక్స్టైల్స్ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావును కోపరేటివ్ సొసైటీ చైర్మన్ ఎల్లిన రాఘవరావు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా మంత్రితో కాసేపు ముచ్చటించారు మంత్రి తుమ్మల ముఖ్య అనుచరుడిగా పేరు ఉన్న ఎల్లిన ఇటీవల సామాజిక మధ్య మాలలో ప్రకంపనలు పుట్టించిన విషయం తెలిసిందే శుభాకాంక్షలు తెలిపిన వారిలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఎండి వలి పాషా, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు యర్రా వసంతరావు, మాజీ ఎంపిటిసి గూడపాటి వెంకట్రావు,తదితరులు ఉన్నారు..

# చోరీ సొత్తు రికవరీ

### గోల్డ్ షాప్ యజమానికి అందించిన గుండాల ఎస్సై రాజమౌళి



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–** గత నెలలో మండల కేంద్రంలోని మణికంఠ నగల షాపులో చోరీ జరిగిన సంఘటన విధితమే. చోరీ జరిగిన మూడు రోజుల్లోనే నిందితులను పట్టుకొని వారి వద్దనుండి చోరీ సొత్తును రికవరీ చేసి బాధితుడికి అందజేశారు. మండల కేంద్రంలోని మణికంఠ జువెలరీ యజమాని అయిన కదిరి శ్రీనివాస్ కు బుధవారం వెండి ఆభరణాలను ఎస్సై రాజమౌళి స్థానిక పోలీస్ స్టేషన్లో అందించారు. అనంతరం ఎస్సై రాజమౌళి మాట్లాడుతూ గత నెలలో మండల కేంద్రంలో చోరీ సంఘటన తెలుసుకున్న వెంటనే స్పందించి నిందితులను చేదించి పట్టుకొని వారి వద్ద నుండి నగలను సైతం స్వాధీన పరుచుకోవడం జరిగిందన్నారు. స్థానిక పోలీస్ ప్రజల సంక్షేమం రక్షణ కోసం ఎల్లవేళలా పనిచేస్తుందని ప్రజలు కూడా తమ వంతు బాధ్యతగా అనుమానిత వ్యక్తులు గ్రామంలో కానీ మండలంలో కానీ సంచరిస్తే పోలీస్ వారికి తెలియపరచాలని అన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

# ఎమ్మెల్యేకి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీపీ



**మణుగూరు, సూర్యా (మేజర్ న్యూస్)–** ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ని నూతన సంవత్సరం వేడుకలు సందర్భంగా అశ్వాపురం మాజీ ఎంపీపీ ముత్తినేని సుజాత మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలను తెలిపారు . ఈ కార్యక్రమంలో భాగంగా ఆయనకు పుష్పగుచ్చం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు బొబ్బల నగేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు బుర్కా అశోక్, మాజీ జిల్లా కోఆప్షన్ షరీఫుద్దీన్, ఏనిక రవి, పోడియం అనిల్ కుమార్, జేపీసీ నాయకులు దీపంగి వెంకటరమణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేదవారికి అండగా న్యాయవాదులు నిలవాలి

### జూనియర్ సివిల్ జడ్జ్ కీర్తి చంద్రిక రెడ్డి





**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** న్యాయవాదులు తమ దగ్గరికి న్యాయ సహాయం కోసం వచ్చే పేదవారికి అండగా నిలవాలని, ఆర్థికంగా ఆదుకోవాలని జూనియర్ సివిల్ జడ్జి కీర్తి చంద్రిక రెడ్డి అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా పట్టణ సీనియర్ నోటరీ న్యాయవాది దంతాల ఆనంద్ ఆధ్వర్యంలో ప్రింట్ చేయించిన న్యాయవాదుల, కోర్టు కానిస్టేబుల్స్, డివిజన్ పోలీస్ అధికారుల,ప్రభుత్వ అధికారుల సెల్ ఫోన్ నెంబర్లు గల టెలిఫోన్ డైరెక్టర్ని బుధవారం కోర్టు ఆవరణలో ఇల్లందు జూనియర్ జడ్జి కీర్తి చంద్రిక రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ న్యాయవాదులు సేవా దృక్పథం కలిగి పట్టణ ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా సీనియర్ న్యాయవాది దంతాల ఆనంద్ ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం చాలా సంతోషకరమని, ముమ్ముందు ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలన్నారు. న్యాయవాదులు, కోర్టు కానిస్టేబుల్స్, కోర్టు సిబ్బంది, కక్ష దారులకు ఉపయోగపడే సమాచారంతో టెలిఫోన్ డైరెక్టర్ ని రూపొందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి టి. ఇందిరా, సీనియర్,జూనియర్ న్యాయవాదులు ఎన్. మల్లికార్జున రావు, పెద్దూరి నర్సయ్య, ఉమామహేశ్వరరావు, కే. సుధాకర్, సుడిగాలి నరసయ్య, ఎం. సత్య ప్రకాష్, టి. మహేష్, బాలకృష్ణ, వెంకటేశ్వర్లు, కోర్టు సిబ్బంది, కోర్టు కానిస్టేబుల్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు ప్రమోషన్ ఉత్తర్వులు అందజేసిన జియం కృష్ణయ్య



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** సింగరేణి కాలరీస్ ఇల్లందు ఏరియాలో పనిచేస్తున్న ఎన్ సి డబ్ల్యూ ఏ ఉద్యోగులకు ప్రమోషన్ ఉత్తర్వులను జిఎం కృష్ణయ్య బుధవారం అన్నాడు అందజేశారు. అర్హత కలిగిన వారికి యస్.ఎల్.పి / టైం బౌండ్ ప్రమోషన్స్ చైన్మెన్, అసిస్టెంట్ చైన్ మెన్ ఇవ్వడం జరిగినదని, ఇందులో భాగంగా మొత్తం 41 మంది ఉద్యోగులు అర్హత కలిగి ఉన్నారని వారికి ఈరోజు వారి సంభందిత గని/విభాగాలకు ఉత్తర్వులు అందజేశామని కృష్ణయ్య తెలియజేశారు. అలాగే వీరికి రావాల్సిన ప్రయోజనాలను జనవరి నెల జీతం నుండి అందుతాయని, ఉద్యోగులు అంకిత భావంతో పని చేయాలనీ, తమ విధుల నందు నైపుణ్యాన్ని పెంచుకోవాలని, అలాగే రక్షణను దృష్టిలో ఉంచుకొని పని చేయాలని సంస్థకు మంచి పేరు తీసుకుని రావాలని తెలిపారు. ఈసమావేశంలో యస్వోటుజియం బొల్లం వెంకటేశ్వర్లు, ఏ.జి.ఎం(ఐ.ఇ.డి) యం.గిరిధరరావు, ఏరియా రక్షణ అధికారి రామస్వామి, ఏరియా ఇంజనీర్ నరసింహరాజు, డిజిఎం (పర్సనల్) జీ.వి.మోహన్ రావు ఇతర విభాగాల అధిపతులు అధికారులు, జూనియర్ అసిస్టెంట్ సుమలత, గుర్తింపు సంఘం పిట్ కార్యదర్శి లచ్చిరాం, ప్రాతినిధ్య సంఘం పిట్ కార్యదర్శి జి.యాదగిరి, జి.యం. కార్యాలయ సిబ్బంది ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆదేశాలు బేఖాతరు : నిద్రమత్తులో విద్యాశాఖ





ఘనంగా ప్రైవేట్ పాఠశాలల్లో న్యూ ఇయర్ వేడుకలు

**అశ్వాపురం, సూర్య మేజర్ న్యూస్ :** మాజీ ప్రధాని, దివంగత మన్మోహన్ సింగ్ ఇటీవల మృతిచెందడం పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఐదు రోజులపాటు సంతాప దినాలుగా ప్రకటించిన విషయం అందరికీ తెలిసిందే. ఈ ఆదేశాలు తమ చెవికి వినపడలేదో... మరేంటో కానీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలో కొన్ని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు చీమకుట్టినట్టు కూడా లేదనిపిస్తోంది. ఇంకేముంది ఆయన పరమపదించి ఐదు రోజులు కాకముందే నూతన సంవత్సర వేడుకలు రానే వచ్చాయి. ఎప్పటిలాగే ఈ సారి ఇంకా ఘనంగా జరుపుకుందామని అనుకున్నారో ఏంటో తెలియదు కానీ అంగరంగ వైభవంగా తమ తమ పాఠశాలల ప్రాంగణాల్లో మంగళవారం నూతన సంవత్సరం ముగింపు వేడుకలు అలంకరణలు, కేకు కటింగులు తదితర ప్రోగ్రామ్ లు నిర్వహించడం జిల్లా అంతటా ఏంటీ రాష్ట్రం మొత్తం విస్మయానికి గురిచేసిందనవచ్చు. ఈ వేడుకలు రాష్ట్ర ప్రభుత్వాన్నే ఛాలెంజ్ చేసినట్లుంది. ఈ విషయంపై సంబంధిత శాఖా అధికారులను స్థానిక విలేఖర్లు ప్రశ్నించగా, వారు తమ దృష్టికి రాలేదని చాలా తెలివిగా దాట వేశారంటే వారి పని తనం ఎలా ఉందో ఇట్టే అర్థమవుతోందని పలువురు విద్యావంతులు విమర్శిస్తున్నారు. ఒక వైపు ప్రభుత్వ ఆదేశాలను తుంగలో తొక్కి తమ ఇష్టారాజ్యంగా తమ తమ పాఠశాలల్లో న్యూ ఇయర్ వేడుకలు అంగరంగ వైభవంగా జరుపుకోవడమనేది ఆ పాఠశాలల యజమానుల విజ్ఞతకే తెలియాల్సి ఉంది. ఈ విషయంపై సంబంధిత అధికారులు స్పందించకపోవడం వారి పని తనానికి, నిర్లక్ష్య వైఖరికి ఏమని కితాబు ఇవ్వాలో పాఠకులే నిర్ణయించాల్సిన అవసరముంది. అశ్వాపురం మండలంలో కొన్ని ప్రైవేటు పాఠశాలల్లో తమ సిబ్బందితో కేకులు కట్ చేసి నూతన సంవత్సర వేడుకలు సంబంధిత పాఠశాలల యాజమాన్యాలు ఘనంగా నిర్వహించిన కొన్ని దృశ్యాలు మీరే చూడవచ్చు మన దేశానికి రెండు దఫాలుగా భారత దేశ ప్రధాన మంత్రిగా అనేక సేవలు అందించి ఆర్థిక మంత్రిగా, ఆర్ బీఐ, గవర్నర్ గా పదవులు పొంది ఆయన అకాల మరణం తీవ్ర దిగ్భ్రాంతి చెందాల్సిన సమయంలో వారు వెస్టర్న్ కల్చర్ ను అనుసరిస్తూ తమ ప్రభుత్వ ఆదేశాలను మరిచిపోవడం చాలా విచారకరమైన విషయమన్నారు. అదే వేరే శాఖ చేసి ఉంటే ఏమో అని చెప్పవచ్చు కానీ అదే విద్యాశాఖ కనుసన్నల్లో ఉన్న పాఠశాలలు చేయడం చాలా దురదృష్టకరమని, హేయమైన చర్య అని పలువురు తీవ్రంగా ఖండిస్తున్నారు. ఈ నిబంధనల ఉల్లంఘనకు పాల్పడిన ఆ రెండు ప్రైవేట్ పాఠశాలల పట్ల విద్యాశాఖ చర్యలు తీసుకోవాలని, నిద్రమత్తులో జోగుతున్న సంబంధిత అధికారులను సైతం చురకలు పెట్టాలని పలువురు విద్యావంతులు డిమాండ్ చేస్తున్నారు.

### జిల్లా న్యాయమూర్తికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,ప్రముఖ న్యాయవాది కామేష్





**కొత్తగూడెం :** జిల్లా న్యాయస్థానం లైబ్రరీ మీటింగ్ హాల్ లో బుధవారం న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ప్రధాన న్యాయమూర్తి వసంత్ పాటిల్ ను బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,ప్రముఖ న్యాయవాది యెర్రా కామేష్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంధర్భంగా కామేష్ మాట్లాడుతూ కొత్త ఏడాది ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని,ముఖ్యంగా పేద ప్రజలకు న్యాయ సేవలు మరింత సులభంగా అందుబాటులోకి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో లిబార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ,న్యాయవాదులు పలివెల సాంబశివరావు,అంబటి రమేష్,వడ్లకొండ హరి,ఎండీ.సాదిక్ పాషాలి తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు ఏరియా డిసెంబర్ నెల డిసెంబర్ నెల బొగ్గు ఉత్పత్తి 118%



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)-** ఇల్లందు ఏరియా డిసెంబర్ నెల బొగ్గు ఉత్పత్తి 118% అని ఏరియా జిఎం వి కృష్ణయ్య తెలిపారు. జిఎం కార్యాలయంలో బుధవారం నాడు ఏర్పాటుచేసిన సమీక్షా సమావేశంలో డిసెంబర్ నెల బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత వివరాలను కృష్ణయ్య తెలిపారు. డిసెంబర్-2024 నెలకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి 3.32 లక్షల టన్నులకు గాను 3.91 లక్షల టన్నుల బొగ్గు తీసి మొత్తం 118 శాతం ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. అలాగే 2.05 లక్షల టన్నుల బొగ్గు రైల్వే మార్గం ద్వారా, 0.41 లక్షల టన్నులు రోడ్డు మార్గం ద్వారా మరియు ఆర్.సి.హెచ్.పి ద్వారా 1.24 ఇల్లందు ఏరియా లో మొత్తం 3.70 లక్షల టన్నుల బొగ్గు బట్వాడా చేయడం జరిగింది. డిసెంబర్ నెలలో 54 రేకుల ద్వారా బొగ్గు రవాణా చేసామని తెలిపారు. అదేవిధంగా ఇల్లందు ఏరియా కు కేట0చిన వార్షిక బొగ్గు లక్ష్యం 26.43లక్షల టన్నులకు గాను 33.01లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తి చేసి 125 శాతంతో అన్ని ఏరియాల కంటే ప్రథమ స్థానం లో నిలిచింది. రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి కృషి చేసిన సంబంధిత అధికారులు, సూపర్వైజర్స్, యూనియన్ నాయకులకు మరియు ఉద్యోగులకు జి.యం ప్రత్యేకం అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యస్ఓ టూజియం బొల్లం వెంకటేశ్వర్లు, ఎజియం(ఐఇ)గిరిధర్ రావు, డిజియం పర్సనల్ జివి మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# సూర్య దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించిన వెంకటరెడ్డి





### పత్రిక యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపిన లేళ్ల

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్):** సూర్య దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను బుధవారం ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,భద్రాద్రి జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు లేళ్ల వెంకటరెడ్డి ఆవిష్కరించారు.మండల కేంద్రంలోని నవోదయ కాంప్లెక్స్ వద్ద ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సూర్య దినపత్రిక క్యాలెండర్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ సూర్య దినపత్రిక ప్రారంభమైన నాటి నుంచి అత్యంత ప్రజాదరణ పొందుతూ కొనసాగుతోందని,ప్రజా సమస్యలను వెలికితీస్తూ ప్రజా ప్రతినిధులు,అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించే వారధిగా పని చేస్తుందన్నారు.ఈ క్రమంలోనే సూర్య దినపత్రిక 18వ వసంతంలోకి అడుగుడిన సందర్భంగా పత్రికా యాజమాన్యానికి, మండల సూర్య దిన పత్రిక రిపోర్టర్ షేక్ సిద్ధిఖ్ కు వెంకటరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మంగీలాల్ నాయక్,ఉద్యమకారుడు వేల్పుల నరసింహారావు, మోదుగు సుగుణ రావు,నవీన్ రాథోడ్,అమ్మనాయక్,లకావత్ రమేష్, తిరుపతిరావు,మండల సీనియర్ పాత్రికేయులు కొలిపాక చంద్రశేఖర్,మోదుగు ప్రభాకర్,ఆదం,షేక్ బుడేన్ పాష,ఈసుబ్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే తనయుడును పరామర్శించిన మండల బిఆర్ఎస్ నాయకులు

### ఆరోగ్యం పరిస్థితిని అడిగి తెలుసుకున్న నాయకులు



**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)-** అశ్వరావుపేట మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు తనయుడు మెచ్చా రామును, చంద్రుగొండ, ములకలపల్లి, మండలాలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు పరామర్శించారు. బుధవారం దమ్మపేట మండలం తాటి సుబ్బన్నగూడెం లోని మాజీ ఎమ్మెల్యే నివాసంలో రాముని కలిసి పరామర్శించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మంగళవారం రాత్రి అశ్వారావుపేట నుంచి తాటి సుబ్బన్న గూడెంకు బైకుపై వస్తున్న క్రమంలో ఒక్కసారిగా ఓవ్యక్తి అడ్డు రావడంతో అతనిని తప్పించబోయి. బండి అదుపుతప్పి కిందపడ్డాడు. దీంతో ఆయన మెడకు తీవ్ర గాయమైంది. హెల్మెట్ ధరించడంతో ఆయనకు పెను ప్రమాదం తప్పింది. ఈ విషయం తెలుసుకున్న చంద్రుగొండ, ములకలపల్లి, మండలాలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆయనను కలిసి పరామర్శించు. ఈ కార్యక్రమంలో ములకలపల్లి మండల అధ్యక్షుడు అప్పారావు, చంద్రుగొండ మండల రైతు సమన్వయ సమితి మాజీ కార్యదర్శి నరుకుల్ల వాసు, మాజీ ఎంపీటీసీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చాపలమడుగు రామరాజు, మాజీ సర్పంచ్ పాండ్ల అంజనరావు, మండల యువజన ప్రధాన కార్యదర్శి పోశం హనుమంతురావు, చంద్రుగొండ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు ఎస్ కే జాఫర్, తదితరులు పాల్గొన్నారు.

# కొత్త సంవత్సరం ప్రజల జీవితాల్లో ఆనందం నింపాలి



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-** నూతన సంవత్సరంలో ప్రజల సమస్యలు పరిష్కారమై సకల జనుల జీవితాల్లో ఆనందాలు నిండాలని బేతంపూడి సొసైటీ అధ్యక్షుడు లక్కినేని సురేందర్రావు ఆకాంక్షించారు. మంగళవారం తన స్వగృహంలో మండల టిఆర్ఎస్ నాయకులు, బేతంపూడి సొసైటీ సిబ్బంది లు కలిసి పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన కేక్ ను కట్ చేయించి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా బేతంపూడి సొసైటీ అధ్యక్షులు లక్కినేని సురేందర్ రావు మాట్లాడుతూ.. నూతన సంవత్సరంలో మండల ప్రజల సమస్యలన్నీ పరిష్కారమై వారంతా సుఖసంతోషాలతో ఉండాలన్నారు. రైతులు పాడి పంటలు సమృద్ధిగా పండాలని, నిరుద్యోగుల జీవితాలు బాగుపడాలని, అణగారిన వర్గాల్లో వెలుగులు నింపాలని, వారంతా ఆర్థికంగా అభివృద్ధిలోకి రావాలని కోరుకున్నారు. ఈ వేడుకల్లో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొమ్మెర వరప్రసాద్, ప్రధాన కార్యదర్శి బోడ బాలునాయక్, మాజీ ఎంపీటీసీ భూక్య బాలకృష్ణ, బేతంపూడి సొసైటీ సిబ్బంది సీఈవో ప్రేమ చారి, సిబ్బంది వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో వార్షికోత్సవ, నూతన సంవత్సర వేడుకలు



**బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్) -** మండల కేంద్రమైన బూర్గంపాడులోని ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ లో బుధవారం ప్రెస్ క్లబ్ 13వ వార్షికోత్సవ, నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యే క కేకును ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పండగ రాములు కట్ చేశారు. అలాగే నూతన డైరీలను ఆవిష్కరించారు. మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీనియర్ పాత్రికేయులు ప్రభుత్వా నికి ప్రజలకు వారధిగా పత్రికలు పనిచేస్తున్నాయని వారన్నారు. 2012లో బూర్గంపాడులో ప్రెస్ క్లబ్ భవనాన్ని ప్రారంభించుకున్నామని, నేటికి 13 సంవత్సరాలుగా ఈ వేడుకలు జనవరి ఒకటో తేదీన జరుపుకోవడం సంతోషంగా ఉందని వారు అన్నారు. పత్రికా విలువలు కాపాడుకుంటూ సమాజ అభివృద్ధికి ప్రజా సంక్షేమం కోసం అనేక రకాలుగా పాత్రికేయులు పనిచేయాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు బిజ్జం వెంకట్రామిరెడ్డి, జి ప్రవీణ్ కుమార్, బత్తుల కొండారెడ్డి, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పండగ రాములు, కార్యదర్శి వెంకన్న నాయక్, కోశాధికారి మల్లారెడ్డి, సహాయ కార్యదర్శి బర్ల జోషి, పాత్రికేయులు చంద్రశేఖర్ రెడ్డి, వెంకటరెడ్డి, గాంధీ, రమేష్,చారి, రామకృష్ణ, రాము, శ్రీనివాస చారి తదితరులు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్‌ను క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలి

### రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి

### జిల్లా ఐవైసీ అధ్యక్షులు కార్తీక్ కు ఘన సన్మానం



**చుంచుపల్లి ,సూర్య (మేజర్ న్యూస్ ) -** యువజన కాంగ్రెస్ విభాగాన్ని జిల్లాలో మరింత పటిష్టంగా చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి అన్నారు. జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన చీకటి కార్తీక్ ను జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఆళ్ళ మురళి ఆధ్వర్యంలో పలువురు నాయకులు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో యువజన విభాగానికి ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఇప్పటి చాలా మంది జాతీయ, రాష్ట్రస్థాయి నాయకులు ఒక్కప్పుడూ యువజన కాంగ్రెస్ లో పనిచేసిన వారేనని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు ధ్యేయంగా యువజన విభాగం నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని కోరారు. నాగేంద్ర త్రివేది, కేకే శ్రీను, బాలిశెట్టి సుందర్ రాజు, మసూద్, సుందర్ లాల్ కోరి, బాల పాసి, వాణి రెడ్డి, సత్తి రెడ్డి, వెంకటేశ్వర్లు, సాయి, కూరపటి రాజేష్ తదితరులు ఉన్నారు.

# మంత్రి పొంగిలేటికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మడత దంపతులు



**ఇల్లందు సూర్య (మెజర్ న్యూస్)-** ఇల్లందు మున్సిపల్ మాజీ చైర్మన్ మడత రమ వెంకట్ గౌడ్ దంపతులు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని హైదరాబాద్ మంత్రుల నివాస గృహ సముదాయంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు పలు విషయాలను మంత్రి శ్రీనివాస్ రెడ్డితో ముచ్చటించినట్లు తెలిసింది.

# గడప కొమరమ్మ కు నివాళులర్పించిన కూసన వీరభద్రం



**కొత్తగూడెం సింగరేణి ,సూర్య (మేజర్ న్యూస్) -** టీబీజీకేఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య మాతృమూర్తి గడప కొమరమ్మ మృతి చెందారు . సమాచారం తెలుసుకున్న కేంద్ర కమిటీ వైస్ ప్రెసిడెంట్, బాబు క్యాంప్ మాజీ ఎంపీటీసీ కూసన వీరభద్రం వారి స్వగృహానికి వెల్లి గడప కొమరమ్మ పార్థివ దేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఏస్ నాయకులు చిలక రాజయ్య , సకినాల సమ్మయ్య , నిమ్మల సాగర్ , జాగృతి ప్రసాద్ , నాగరాజు , లట్టి జగన్మోహన్ , కుమారస్వామి , హెల్తి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# గోశాలకు సామాగ్రి అందజేత



వైరాసూర్యమేజర్ న్యూస్:: వైరా లోని వేద పాఠశాలలో ఉన్న గోశాలకు లయన్స్ క్లబ్ ఆఫ్ వైరా చార్టర్ మెంబర్ చింత నిప్పు వెంకటయ్య అరుణ దంపతులు గోశాల కు కావలసిన సామాగ్రిని బుధవారం లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో అందించారు అనంతరం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వేద పాఠశాల కావలసిన మైకు సెట్ ను కూడా అందిస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు అనంతరం వేద పాఠశాల పండితులు చింత నిప్పు వెంకటయ్య అరుణ దంపతులను గోత్రనామాలతో పూజలు నిర్వహించి ఆయురారోగ్యాలతో నిండా నూరేళ్లు చల్లగా ఉండాలని దీవించారు అనంతరం వేద పాఠశాల నందు ఈరోజు పుట్టినరోజు జరుపుకున్న తెల్లాకుల సందీప్ శైలజ దంపతులను వేద పండితులు మంత్రాచరణతో పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదములు అందజేశారు ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేందర్ రావ్ సెక్రటరీ అబ్బూరి రమేష్ కోశాధికారి మరికంటి రాంగోపాల్ లయన్స్ సభ్యులు చింతోజు నాగేశ్వరరావు సీత కన్యధార అనుమాయమ్మ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు అనంతరం వేద పాఠశాల నందు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించి సభ్యుల గోత్రనామాలతో పూజలు నిర్వహించారు.

# ఐద్వా గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నూతన సంవత్సరంశుభాకాంక్షలు




వైరాసూర్యమేజర్ న్యూస్::

వైరా మండలం లింగన్నపాలెం గ్రామంలో భారత ప్రజాతంత్ర మహిళా సంఘం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో లింగన్నపాలెం గ్రామ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ బ్యానర్ ఏర్పాటు చేయ నైనది. అనంతరం ఐద్వా మహిళా సంఘం సభ్యులు, ఇంటింటికి తిరిగి మహిళా సంఘం సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహించడమైనది. ఈ కార్య క్రమంలో వైరా మండల ఐద్వా అధ్యక్షురాలు బాణాల వెంకట్రావమ్మ పాల్గొని మాట్లా డుతూ ప్రతిరోజు ఏదో చోట మహిళలపై దాడులు అత్యాచారాలు జరుగుతున్నాయని వాటిని అదుపు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయని విమర్శించారు. మహిళల రక్షణకు ఎన్నో చట్టాలు చేసిన గాని ప్రభుత్వాలు వాటిని అమలు పర్చడం లేదని అన్నారు. వాటి అమలు కోసం, మహిళా సమస్యల పరిష్కారం కోసం ఐద్వా ఆధ్వర్యంలో పోరాటాలు, ఉద్యమాలు చేస్తున్నట్లు ఆమె చెప్పారు. ఐద్వా జరిపే పోరాటాలకు మహిళలు అంతా మద్దతుగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా గ్రామ కార్యదర్శి చెంగల తిరుపతమ్మ, మహిళా సంఘం సభ్యులు కొర్ర కొప్పు ప్రేమలీల, గరిడేపల్లి నాగలక్ష్మి, గరిడేపల్లి చెన్నమ్మ, కొర్రకొప్పు నాగేంద్ర, తుమ్మల మాణిక్యమ్మ, మాగంటి ఏసు మణి, తుమ్మల భాగ్యమ్మ, బలుసుపాటి రుక్మిణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత మాసోత్సవాలను ప్రారంభించిన :ఎం వి ఐ వరప్రసాద్

## -ప్రమాదాల నివారణకు ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి:-ఎం వి ఐ వరప్రసాద్






వైరాసూర్యమేజర్ న్యూస్::- రోడ్డు భద్రత మాసోత్సవాలను మంగళవారం వైరాలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం నందు ఎంవిఐ వరప్రసాద్ ప్రారంభించారు, ఈ సందర్భంగా వాహన డ్రైవర్లకు ఆయన భద్రత వారోత్సవాల నేపథ్యంలో పలు సూచనలు చేసి అవ గాహన ఏర్పాటు చేశారు. ప్రతి వాహనదారుడు వాహనాన్ని అతివేగంగా నడపవద్దని, ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలి, మద్యం సేవించి వాహనాల నడప వద్దని, వాహనాలను ఓవర్టేక్ చేసే ముందు ఎదురుగా వస్తున్న వాహనాలను గమనించాలని, ద్విచక్ర వాహనాలపై వెళ్లేటప్పుడు హెల్మెంట్లు, కార్లు తోలేటప్పుడు సీట్ బెల్ట్ ను తప్పకుండా ఉపయోగించాలని, మైనర్లు వాహనాలను తోలొద్దని ఆయన సూచించారు, రోడ్డు భద్రత మాసోత్సవాల్లో ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు ప్రమాదాలను అరికట్టేందుకు చేపట్టవలసిన జాగ్రత్తలను ఎంవిఐ వరప్రసాద్ వివరించారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇనస్పె క్టర్ వరప్రసాద్. కార్యాలయం సిబ్బంది. ఉషారాణి. నాగేశ్వరరావు. కృష్ణారావు. ప్రసాద్. నవీన్.కిషోర్.మరియు వాహనాల డ్రైవర్లు ఓనర్లు.షేక్. బాబా జాని( యూనియన్ అధ్యక్షులు) చావా కోటేశ్వరరావు షేక్ మీరా. షేక్ బాబా. ముళ్లపాటి వెంకటేశ్వర్లు. ఆర్ నాగేశ్వరరావు షేక్ యాకూబ్. వెంకటరామిరెడ్డి. బుడికి శీను. అర్జున్. మల్లికార్జున్.మురళి. ఉద్దండు. రాముడు.లారీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మేమంతా పాలెపు వెంటే

- చెన్నూరు సొసైటీ కార్యాలయంలో అంగరంగ వైభవంగా న్యూ ఇయర్ వేడుకలు
- గ్రామంలో అభిమానం ఆదరిస్తోంది
- గ్రామంలో 13 చర్చిలలో స్వీట్స్ పంపిణీ చేసిన చెన్నూరు సొసైటీ అధ్యక్షులు పాలెపు రామారావు



కల్లూరు సూర్య మేజర్ న్యూస్ జనవరి 1 : మండల పరిధి చెన్నూరు గ్రామంలో సత్తుపల్లి మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య ఆదేశాల మేరకు సొసైటీ చైర్మన్ పాలెపు రామారావు ఆ ధ్వర్యంలో సొసైటీ కార్యాలయంలో బుధ వారం న్యూ ఇయర్ సం దర్భంగా సుమారుగా 200 మంది అభి మానుల నడుమ భారీ కేక్ ను కట్ చేసి, అనంతరం స్వీట్స్ పంపిణీ చేశారు. అందులో భాగంగా టపాసులు కాల్చి ఘనంగా న్యూ ఇయర్ సంబరాలు జరుపుకున్నారు ఇదిలా ఉండగా గ్రామంలో ఉన్నటువంటి 13 చర్చిలలో ఆయన తన సహచరులను వెంటవేసుకొని స్వీట్స్ పంపిణీ చేశారు అనంతరం వారు గ్రామంలో ప్రతి ఒక్కరు కూడా కుటుంబ సభ్యులతో క్షేమంగా ఉండాలని ఆయన భగవంతుని వేడుకున్నారు . ఇందులో భాగంగా డిసిసిబి క్యాలెండర్ ను ఆయన తన అనుచరులతో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ కాంట్రాక్టర్ చెన్నారావు, మాదల వెంకటేశ్వరరావు మాదల రవి , చాట్ల ప్రభాకర్ రావు, పాలెపు ప్రధాన అనుచరులు బి ఆర్ ఎస్ గ్రామ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాలెపు యువసేన సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ మంత్రి పువ్వాడ..







ఖమ్మం (సూర్య బ్యూరో): బుధవారంనాడు నూతన సంవత్సరం సందర్భంగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఖమ్మం విచ్చేసి వారి నివాసం నందు కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అజయ్ కుమార్ మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరం అందరు సుఖ సంతోషాలతో ఉండాలని ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏదాది కాలంలో వారు చేసింది ఏమి లేదని ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజలను మభ్య పెట్టారని రైతులను,మహిళలను మోసం చేసారని హామీ ఇచ్చిన పథకాలు అమలు చేయడంలో విఫలం అయ్యిందని అన్నారు.జమిలి ఎన్నికలు ఎప్పుడు వస్తాయా ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎప్పుడు బుద్ధి చెప్తామా అని ప్రజలు ఎదురుచూస్తున్నారని అని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మదనలాల్,చంద్రావతి, నగర అధ్యక్షులు పగడాల నాగరాజు,మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం,సీనియర్ నాయకులు ఆర్ జె సి కృష్ణ,టేకులపల్లి సొసైటీ చైర్మన్ బీరెడ్డి నాగచంద్ర రెడ్డి,మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,మండల అధ్యక్షులు వీరునాయక్, కార్పొరేటర్లు,మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకోవాలి

**– మాజీ ఎంపీ నామ, నామ సేవా సమితి క్యాలెండర్ ఆవిష్కరించిన మాజీ ఎంపీ నామ**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**నామ సేవా సమితి ఆధ్వర్యంలో ముద్రించిన 2025 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను బీఆర్ఎస్ మాజీ లోక్‌సభపక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు బుధవారం నాడు హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ నందు తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజం లో ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకోవాలని కోరారు. నామ సేవా సమితి ఆధ్వర్యం లో సామాజిక సేవలో ముందు ఉండి, ఆపదలో ఉన్నవారికి అండగా నిలవాలని సభ్యులకు సూచించారు. సమితి సభ్యుల నిబద్ధతతో సమాజానికి మరింత సేవ అందించగలమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు ప్రజా సేవకు అంకితభావంతో పని చేస్తూ, నూతన సంవత్సరంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఈ కార్యక్రమం ద్వారా ప్రతిపాదించారు.కార్యక్రమంలో నామ సేవా సమితి అధ్యక్షుడు పాల్వంచ రాజేష్, రేగళ్ల కృష్ణప్రసాద్, పగడాల రవి, దేవభక్తుని నవీన్, మంకెన అజయ్, నిఖిల్ పాల్గొన్నారు.










## ఎంపీజే క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి తుమ్మల



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ (ఎంపిజే ) 2025 క్యాలెండర్ ని ఖమ్మంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీజే జిల్లా అధ్యక్షులు షేక్. ఖాసిం, కోశాధికారి ఎం.డి. హకీమ్, కార్పొరేటర్ కమర్తపు మురళి, మాజీ సుడా డైరెక్టర్ ఎండి ఖాదర్ బాబా ,ఎంపీజే సభ్యులు బియాభాని, మజీద్ ,గని, జానీ మియా, అహ్మద్ ,హుస్సేన్ మియా, అర్షిన్ ,పాష ,రఫీ ,గౌస్ పాల్గొన్నారు.










నూతన సంవత్సరం సందర్భంగా మంత్రి తుమ్మల క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వివిధ డిపార్ట్మెంట్ల అధికారులు ,కాంగ్రెస్ నాయకులు ,స్వచ్ఛంద సంస్థ ల నిర్వాహకులు ,దేవాలయాల సిబ్బంది మరియు కాంగ్రెస్ కార్యకర్తలు

# తాళ్లపెంటలో న్యూ ఇయర్ రోజున విషాదం

**-రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి.**
**- మృతదేహంతో బంధువుల ఆందోళన**
**- పోలీసుల జోక్యంతో ఆందోళన విరమణ.**

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....




కొత్త సంవత్సరం రోజు తాళ్ల పెంట గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. రోడ్డు ప్రమాద ఘటనలో తీవ్రంగా గాయపడిన యువకుడు మృతి చెందాడు. పెనుబల్లి మండలం గంగాదేవి పాడు గ్రామం వెళ్లే రోడ్డులో తాళ్ల పెంట గ్రామానికి చెందిన మీడియం అశోక్ (26) మంగళవారం రాత్రి తాళ్లపెంట గ్రామం నుండి వియ్యం బంజరకు బైక్ పై వెళు తుండగా వియ్యం బంజర నుండి గంగదేవిపాడు గ్రామానికి చెందిన బత్తిన వెంకటేశ్వర్లు, జడల కిరణ్ లు గంగదేవి పాడు గ్రామానికి బైక్ పై వెళుతున్న క్రమంలో ఎదురెదురుగా రెండు బైకులు ఢీకొనడంతో ప్రమాదం చోటుచేసుకుని మృతుడి మీడియం అశోక్ కి తీవ్ర గాయాలయ్యాయి. పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రధమ చికిత్స అనంతరం ఖమ్మం తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాదు తరలిస్తుండగా మార్గమధ్యంలో మీడియం అశోక్ మృత్యువాత చెందాడు. మృతుడికి భార్య, చిన్నారులు కుమారుడు, కుమార్తె ఉన్నారు, తాళ్లపంట గ్రామంలో న్యూ ఇయర్ విషాదం మిగిల్చింది.

**మృత దేహంతో బంధువుల ఆందోళన**
**పోస్టుమార్టం అనంతరం**

మృతుడు కుటుంబ సభ్యులు, బంధు వులు, తాళ్లపంట గ్రామస్తులు గంగాదేవి పాడు గ్రామంలో మృతదేహంతో ఆందోళన చేపట్టారు. బైకులు ఢీకొన్న ప్రమాదంలో గాయపడిన మరో బైక్ పై ప్రయాణిస్తూ ప్రమాదంలో గాయపడిన జడల కిరణ్ ప్రమాదానికి కారణమని ఆరోపిస్తూ ఆందోళన చేపట్టారు. కిరణ్ ఇంటిలో మృత దేహాన్ని ఉంచి మృతుడి బంధువులు గ్రామస్తులు మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. వియ్యం బంజర ఎస్సై కే వెంకటేష్ ఆదేశాలతో ఏ ఎస్ ఐ, కానిస్టేబుళ్లు ఘటనా స్థలానికి చేరుకుని గ్రామ పెద్దలతో కలిసి సర్ది చెప్పడంతో ఆందోళన విరమించారు.

## ఘనంగా పువ్వాళ్ళ జన్మదిన వేడుకలు



**కల్లూరు జనవరి01(సూర్య న్యూస్)**
ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ జన్మదిన వేడుకలు కల్లూరు మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు శీలం బ్రహ్మారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేసినారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అధ్యక్షులు గా జిల్లాలో అందరినీ కలుపుకొని పార్టీ విజయం లో కీలక పాత్ర పోషించారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలం కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు గోసు వెంకటకృష్ణ ,కిసాన్ సెల్ మండల ఉపాధ్యక్షుడు మత్తి శ్రీనివాసరావు, షేక్ పెద్ద మస్తాన్,జిల్లా మైనార్టీ నాయకులు షేక్ బాజీ, అయిలూరి శ్రీనివాస్ రెడ్డి ,సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
గురువారం 02 జనవరి 2025

## ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలుపిన మండల నాయకులు



కల్లూరు జనవరి01(సూర్య న్యూస్): సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ కి నూతన సంవత్సర సందర్భంగా కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ఏనుగు సత్యంబాబు, పెద్దబోయిన శ్రీనివాసరావు, రాజబోయిన శ్రీను, నోటు కృష్ణారెడ్డి , తోట సుబ్బారావు, కంభంపాటి పుల్లా చారి తదితరులు పాల్గొన్నారు.

## అదుపు తప్పి పడిపోయిన బైక్

### - చికిత్స పొందుతూ యువకుడు మృతి

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్... పెనుబల్లి మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం కల్లూరు మండలం ముగ్గు వెంకటాపురం గ్రామానికి చెందిన జంజు నరేంద్ర (19) మంగళవారం తన ద్విచక్ర వాహనంపై పెనుబల్లి మండలం ఎల్ ఎస్ బంజర నుండి గ్రామం వెళుతున్నాడు. ఎల్ ఎస్ బంజర్ గ్రామ శివారులో మోటార్ సైకిల్ అదుపుతప్పడంతో పక్కనే ఉన్న వాటర్ బోర్ పై పడిపోవడంతో తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గమనించి ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన వియం బంజర్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## పెనుబల్లి బీసీ కాలనీలో వరుస చోరీలు



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.... పెనుబల్లి మండలంలో మూడు చోట్ల గుర్తు తెలియని దుండగులు దొంగతనానికి పాల్పడ్డారు. పెనుబల్లి మండలం బిసి కాలనీలో మంగళవారం రాత్రి భుఖ్య మోహన్, తేజావత్ భూక్య, ధరావత్ వెంకటేశ్వర్లు (లేటు) ఇళ్లలో ఎవరు లేకపోవడంతో దుండగులు ఇళ్లలోకి ప్రవేశించి బీరువా తాళాలను పగలగొట్టి చోరీకి పాలపడ్డారు. బుక్య మోహన్ ఇంటిలో రూ.38 వేల నగదు, ధరావత్ భూక్య ఇంటిలోసుమారు 22 గ్రాముల బంగార ఆభరణాలు, ఒక సెల్ ఫోన్, ధరావత్ వెంకటేశ్వర్లు ఇంట్లో ఒక సెల్ ఫోను చోరీకి పాల్పడినట్లు బాధితులు వివరించారు.

## సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

### -తెలిపిన మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్.



సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్: బుధవారం నూతన సంవత్సర సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గ స్థానిక నాయకులు చల్లగుళ్ల నరసింహారావు నివాసం లో తెలంగాణ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరావు , సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పాల్గొని సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను కలుసుకొని నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేసినారు.అనంతరం సత్తుపల్లి పట్టణం లో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

### -సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి



సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్: రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని సత్తుపల్లి డిపో మేనేజర్ యు. రాజ్య లక్ష్మి తెలిపారు.ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ రోడ్డు మీద ప్రయాణం చేయాలని సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి డ్రైవర్లకు ప్రయాణికులకు సూచించారు. బుధవారం సత్తుపల్లి డిపో ఆవరణలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా డ్రైవర్లకు పలు సూచనలు చేశారు. ప్రతి ఒక్క డ్రైవర్ డ్రైవింగ్ చేయు సమయంలో మొబైల్ వాడరాదని ఆమె సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వలన చాలా ప్రమాదకరమని డ్రంక్ అండ్ డ్రైవ్ నిషేధమని అన్నారు. వాహనాన్ని ఓవర్ టేక్ చేయు సమయంలో డ్రైవర్లు జాగ్రత్తతో ఉండాలని అన్నారు. అతివేగం ప్రమాదకరమని వాహనాన్ని నడిపేటప్పుడు నిర్ణీత మార్గంలో రోడ్డు నియమాలు పాటిస్తూ నడపాలని ఆమె సూచించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని డిపో మేనేజర్ సందర్భంగా కోరారు. డిపో నుండి ర్యాలీగా సత్తుపల్లి వేంసూరు రోడ్డు నందు రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డిపో సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఆర్టీసీ అధికారులు,ఉద్యోగులకు ఎస్ డబ్ల్యూ ఎఫ్ నేతలు



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్): నూతన ఆంగ్ల సంవత్సరం 2025 ను పురస్కరించుకొని ఆర్టీసీ ఖమ్మం డిపో అధికారులు ఉద్యోగులకు ఎస్ డబ్ల్యూ ఎఫ్ నేతలు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.బుధవారం ఉదయం ఖమ్మం డిపో ఆవరణలో డిపో మేనేజర్ పి.దినేష్ కుమార్,అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) రామిశెట్టి రామయ్య,అసిస్టెంట్ మేనేజర్ (మెయింటినెన్స్) ప్రవీణ్ కుమార్,డిప్యూటీ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ విజయలక్ష్మి,డిపో క్లర్కు (ఆదాయం) శ్రీనివాసరావు లకు రాష్ట్ర రీజియన్ డిపో కమిటీల నాయకులు స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కేంద్రం రూపొందించిన 2025 నూతన సంవత్సరం డైరీ,పాకెట్ కేలండర్లను అందించి శుభాకాంక్షలు తెలిపారు.శుభాకాంక్షలు తెలిపిన వారికి ఆర్టీసీ అధికారులు నూతన సంవత్సరంలో సంస్థ లక్ష్యాలకు అనుగుణంగా మరింత అభివృద్ధి కోసం అందరం కలిసి కృషి చేద్దామని ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అల్లంశెట్టి వెంకటేశ్వర్లు, రీజియన్ కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షులు గుండు మాధవరావు, కార్యదర్శి పిట్టల సుధాకర్ డిపో కమిటీ అధ్యక్ష కార్యదర్శులు పగిళ్లపల్లి నరసింహారావు,గుగ్గిళ్ళ రోశయ్య గ్యారేజ్ సెక్రటరీ ఎన్.వీరాచారి నాయకులు గడ్డం వెంకటయ్య,బుడిగం శ్రీను,వీ.రమేష్,ఆర్కే నాయుడు, మిర్యాల వెంకటేశ్వర్లు,దండా కృష్ణమూర్తి,రంగా శ్రీను పాల్గొన్నారు.

## నూతన సంవత్సరంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న

### -పరలోకపు గవిని ప్రార్థన మందిరం సంఘ సభ్యులు

### -మందిర ఆవరణలో కేక్ కట్ చేసిన కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ముంద్ర





నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ మండల పరిధిలోని నాచేపల్లి గ్రామంలో పరలోక గవిని ప్రార్థన మందిరంలో సంఘ పెద్ద కాలపంగు బాబురావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నూతన సంవత్సరం సందర్భంగా సంఘ సభ్యులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేక్ కట్ చేసిన కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ముంద్ర నాగ ప్రసాద్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నూతన సంవత్సరంలో దేవుడు అందరిని చల్లగా చూడాలని కోరుకున్నారు. నూతన సంవత్సరము మొదటి రోజున దేవుని మందిరంలో గడపటం చాలా సంతోషంగా ఉందన్నారు.దేవుని కాపుదల అందరికీ ఉండాలని కోరారు.సంఘ సభ్యులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఉదయకాల సమయంలో జరిగిన నూతన సంవత్సరపు ఆరాధన కార్యక్రమంలో స్థానిక సంఘ కాపరి పాస్టర్ వి.డేవిడ్ రాజ్.ఈ సందర్భంగా దైవ సేవకులు మాట్లాడుతూ... సంవత్సరం మొదలుకొని సంవత్సరాంతం వరకు దేవుని కనులు తన బిడ్డలపై ఉంటాయని చెప్పారు.యెహోవా నా కాపరి నాకు లిమికలుగదని సత్యాన్ని అనేకమందికి సాటి చెప్పాలని చెప్పారు. అనంతరం నూతన సంవత్సరం కేక్ కట్ చేసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.యేసుక్రీస్తు నామములో సభ్యులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మక్తల రామకృష్ణ,సంఘ పెద్ద కాలెపంగు బాబురావు, సంఘ సభ్యులతో పాటు, యువజన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు గట్టిగుండ్ల విజయ్,పార్టీ పెద్దలు నాయకులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మలను కలిసిన కార్పొరేటర్ రాపర్తి శరత్





ఖమ్మం టౌన్, సూర్య న్యూస్: రాష్ట్ర వ్యవసాయ శాఖ, మార్కెటింగ్, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరావు ను ఖమ్మం నగరంలోని 50 డివిజన్ కార్పొరేటర్ రాపర్తి శరత్ మర్యాద పూర్వకంగా కలిశారు. బుధవారం నూతన సంవత్సరం పురస్కరించుకొని మంత్రి తన క్యాంపు కార్యాలయంలో ఉండగా కార్పొరేటర్ మంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా ఆయన్ని కూడా కార్పొరేటర్ కలిశారు. శాలువా కప్పి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. మేయర్ పూనుకొల్లు నీరజను కూడా కార్పొరేటర్ శరత్ కలిసారు. పూలబొకే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# రైతుల సంక్షేమమే పాలకవర్గ లక్ష్యం

## -మార్కెట్ కమిటి డైరెక్టర్ తన్నీరు కృష్ణమూర్తి

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



రైతుల సంక్షేమమే సోసైటీ పాలకవర్గం లక్ష్యమని రాజేశ్వరపురం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్, మార్కెట్ కమిటి డైరెక్టర్ తన్నీరు కృష్ణమూర్తి పేర్కొన్నారు. మండలం లోని రాజేశ్వరపురం పీఏసీఎస్ ఆధ్వర్యంలో రూ.24 లక్షలతో నూతనంగా నిర్మించిన స్టోరేజీ కం కార్యాలయం భవనం ను బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రైతుల, పాలకవర్గ సౌలభ్యం కొరకు భవనం ను నిర్మించినట్లు తెలిపారు.ధాన్యం కోనుగోలు కేంద్రం ను సోసైటీ పరిధిలోని రైతులు సద్వినియోగం చేసుకున్నారని అన్నారు. రైతులకు ఎరువులు. విత్తనాలు అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటన్నట్లు తెలిపారు.రైతులకు ప్రయోజనకరమైన వాటి కోసం పాలకవర్గం ఎప్పటికప్పుడు చర్యలు -తీసుకుంటున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సోసైటీ సీఈవో బీ.వీరబాబు. సోసైటీ వైస్ చెర్సన్ అడపాల రవీంద్రబాబు డైరెక్టర్స్.పి శ్రీనివాస్,దండ రంగయ్య,బోనగిరి కిరణ్, దండా సుభాషిణి, నరేష్ వీరభద్రం,రంగా,బి నాగేశ్వర రావు,యల్లమ్మ సొసైటీ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గోవిందనామ స్మరణలతో మార్మోగిన స్వామివారి ఆలయ ప్రదేశాలు

**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**



తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన స్వయం జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయానికి నూతన సంవత్సరం జనవరి ఒకటిని పురస్కరించుకొని భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.గోవింద నామ స్మరణతో ఆలయం పోటెత్తింది.ప్రాతకాలం నాలుగు గంటల నుండి స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేసి నిత్యార్చనలు జరిపి భక్తులకు స్వామి వారి దర్శనం కల్పించారు. బుధవారం స్వామివారిని సుమారు 40 నుండి 50 వేల మంది భక్తులు దర్శించుకున్నారు. స్వామివారి దర్శనానికి విచ్చేసిన భక్తులకు ఉచిత దర్శనంతో పాటు విశేష దర్శనం,శీఘ్రదర్శనం ఏర్పాట్లు చేశారు.వచ్చిన భక్తులఅందరికీ ఉచిత ప్రసాద వితరణను దాతలు ఖమ్మం కెఎన్ఆర్ గ్రానైట్స్ అధినేత జమలా పురం గ్రామమునకు చెందిన తుళ్లూరు కోటేశ్వరరావు-నిర్మల కుమారి దంపతులు వితరణతో అందించారు. స్వామివారికి నిత్యభక్త కళ్యాణాన్ని నిర్వహించి ఉచిత అన్నదానం నిర్వహించారు.జనవరి మొదటి తారీకు సందర్భం గా స్వామివారి అన్ని రకాల ఆర్జిత సేవల ద్వారా 5,10,316 రూపాయల ఆదా యం వచ్చినది. ఇందులో అర్చనలు, అభిషేక ములు,వాహన పూజలు,కళ్యాణకట్ట తలనీలాలు సమర్పణ, లడ్డు ప్రసాద విక్రయాల ద్వారా వచ్చినవి.స్వామి వారిని దర్శించుకున్న భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా కార్యని ర్వహణాధికారి కే జగన్ మోహన్ రావు, ఆలయ ధర్మకర్త శ్రీ ఉప్పల శ్రీరామచంద్రమూర్తి పర్య వేక్షణ చేశారు.ఎస్సై పి వెంకటేష్ ఆధ్వర్యంలో ఎర్రుపాలెం పోలీస్ సిబ్బంది భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకు ండా బందోబస్తు నిర్వహించారు.శ్రీ సత్యసాయి సేవాసమితి భక్త బృందము,జమలా పురం గ్రామ భక్త బృందం స్వచ్ఛందముగా శ్రీవారి సేవ సేవలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

# పొంగులేటి గారి క్యాంపుకార్యాలయంలో నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న మేకల మల్లిబాబు యాదవ్

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



ఖమ్మంలో రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మాత్యులు పొంగు లేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యా లయంలో కార్యాలయఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన ఏడాదిలో ప్రతి ఒక్కరి స్వప్నం సహకారం కావాలని, యువత, మహిళలు, రైతులు, నిరుద్యోగుల జీవితాల్లో కొత్త వెలుగులు రావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఖమ్మం ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధిలో నూతన సంవత్సరంలో జిల్లాప్రజలందరికీ మంచి జరగాలని, సుఖ సంతోషాలతో జీవించాలని ఆయన అన్నారు. అనంతరం పండితాపురం గ్రామంలో కేక్ కట్ చేసి గ్రామ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపినారు. ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయ ుకులు ఆయనను శాలువతో సత్కరించారు ఈ కార్యక్రమంలో కాంగ్రె స్ నాయకులు బానోత్ నరసింహ నాయక్ షేక్ పతే మహమ్మద్ ఒంటికొమ్ము శ్రీనివాసరెడ్డి మేకపోతుల మహేష్ గౌడ్ అంబడిపూడి సత్యనారాయణ. శీలం పుల్లయ్య. ధరావతులాలు బాదవుత నాగరాజు.గుగులోతు రవి. బండి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు

# పి ఆర్ టి యు క్యాలెండర్ డైరీ ఆవిష్కరణ

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**




ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసి మండలంలో ఆదర్శంగా నిలవాలని కామేపల్లి ఎంఈఓ వెంకట్అన్నారు.పి ఆర్ టి యు కమిటీ ఆధ్వర్యంలో డైరీ. క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మండల ప్రజానీకానికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కామేపల్లి మండల ఉపాధ్యాయులు జిల్లాలో ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పి రాములు ప్రధాన కార్యదర్శి టి వెంకన్న గౌరవ అధ్యక్షులు జైబా మండల ఉపాధ్యక్షులు ఎం మురళీధర్ రెడ్డి మండల అసోసియేట్ అధ్యక్షులుశశి కళాధర్ రాష్ట్ర కార్యదర్శి బాలాజీ జిల్లా కార్యదర్శి హరి ప్రసాద్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎన్ వెంకన్న సత్యనారాయణ రామయ్య మహిళా ఉపాధ్యక్షురాలు మాలిక పాల్గొన్నారు

# అభివృద్ధి, సంక్షేమం 'భట్టీ' ధ్యేయం

## – బోనకల్‌లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**



అభివృద్ధి, సంక్షేమం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ధ్యేయమని బోనకల్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మరీదు శ్రీనివాసరావు, గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు యార్లగడ్డ కృష్ణయ్య లు అన్నారు. బుధవారం స్థానిక బోనకల్ గ్రామంలో నూతన సంవత్సరం సందర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులతో కలిసి కేక్ ను కట్ చేసి గ్రామ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలో గడచిన సంవత్సర కాలంలో ఆరు గ్యారెంటీలు అమలుతో పాటు రైతు రుణమాఫీ సన్నధాన్యానికి బోనస్ తో పాటు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో టీపీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్ నేతృత్వంలో కొత్త సంక్షేమ పథకాలు, మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు 2025 సంవత్సరం బోనకల్ మండలం మరో వేదిక కానున్నదన్నారు. ప్రజలందరి సహకారంతో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మధిర నియోజకవర్గ అభివృద్ధిని చేసి చూపిస్తారన్నారు. ఈ నూతన సంవత్సరంలో గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సరికొత్త ఆనందాలను, అంతులేని ఐశ్వర్యాలను, సుఖసంతోషాలను ప్రసాదించాలని ఆ దేవున్ని ప్రార్థిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు వరికూటి వెంకటి, పామర్తి గంగాధర్, గంగుల శ్రీనివాసరావు, గద్దల కరుణాకర్, రాయల ప్రభావతి,తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి పువ్వాడకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నేత

**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**



ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ను బోనకల్ మండల బిఆర్ఎస్ నేత చావా హనుమంతరావు బుధవారం ఖమ్మంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన ఏడాదిలో ప్రతి ఒక్కరి స్వప్నం సహకారం కావాలని, యువత, మహిళలు, రైతులు, నిరుద్యోగుల జీవితాల్లో కొత్త వెలుగులు రావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బోనకల్ మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. బోనకల్ మండలం అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందుకు సాగాలన్నారు. నూతన సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరగాలని, సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# ఉత్సాహంగా నూతన సంవత్సర వేడుకలు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



మండలం లోని వివిధ గ్రామాలలో నూతన సంవ్సతర వేడుకలు ఉత్సాహంగా జరుపుకున్నారు.వివిధ గ్రామాలలో చర్చిలలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.పలు దేవాలయాలలో ప్రజలు పూజలు చేశారు.ప్రజా సంఘాలు క్యాలెండర్ల ఆవిష్కరణ చేశారు.రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి ని పలువురు మర్యాదపూర్వకంగా కలిశారు.కేక్ కటింగ్ చేయించారు.బోకెలు అందించి,స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, కొర్లకుంట్ల నాగేశ్వరరావు, కోడాలి గోవిందరావు, జెర్రిపోతుల సత్యనారాయణ, బచ్చలకూరి నాగరాజు, బోయిన వేణు,కడియాల నరేష్ తదితరులు కలిసి నూతన సంత్సర శుభాకాంక్షలు తెలిపారు. మండలం లోని బెరవునిపల్లి లో వ్యవసాయ కూలీలు కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు.

## జిల్లా బార్ అసోసియేషన్ నూతన సంవత్సర వేడుకలు




**కొత్తగూడెం లీగల్, సూర్య (మేజర్ న్యూస్)-** యువ న్యాయవాదులు వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకుని, సమాజానికి ఆదర్శప్రాయంగా మంచి న్యాయసేవలు అందించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. వసంత్ అన్నారు. జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని న్యాయవాదులకు, న్యాయశాఖ సిబ్బందికి, పోలీసు అధికారులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని మాట్లాడుతూ, బార్ అసోసియేషన్ అభివృద్ధి దిశగా కృషి చేస్తామని, ఖాళీగా ఉన్న న్యాయమూర్తుల స్థానాలు భర్తీ చేయాలని కోరుతూ సంబంధిత అధికారులకు వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు జి. భానుమతి, బి. రామారావు, ఏ. చిచరిత, కే. సాయి శ్రీ, టి. శివ నాయక్, చంద్రికా రెడ్డి, ప్రభుత్వ న్యాయవాదులు పివిడి లక్ష్మి, విశ్వశాంతి, లావణ్య పాల్గొన్నారు. అలాగే, బార్ కార్యవర్గ సభ్యులు తోట మల్లేశ్వరరావు, ఎంఎస్ఆర్ రవిచంద్ర, సాదిక్ పాషా, నల్లమల ప్రతిభతో పాటు సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం న్యాయవాద వృత్తి పురోగతికి, సమాజానికి న్యాయసేవల వృద్ధికి ప్రేరణగా నిలిచిందని వక్తలు అభిప్రాయపడ్డారు.

## మొదటి మున్సిపల్ కమీషనర్‌గా పనిచేసిన ఎం. రాజేశ్వరరావు మృతి



**కొత్తగూడెం అర్బన్ ,సూర్య (మేజర్ న్యూస్ )-** కొత్తగూడెం మొదటి మున్సిపల్ కమీషనర్ గా పనిచేసిన ఎం. రాజేశ్వరరావు హైదరాబాద్ లో బుధవారం గుండెపోటుతో మరణించారు. వారి అంత్యక్రియలు ఈరోజు ఉదయం జురుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు. కొత్తగూడెం అభివృద్ధికి ఆయనే ఆద్యుడు. సిమెంట్ రోడ్లు, సెప్టిక్ టాయిలెట్స్, డ్రైనేజీ సిస్టం వారే ప్రారంభించారు. ప్రజా నాట్యమండలి సహకారం తో అక్షరదీపం కార్యక్రమంతో గిరిజన తండాలలో విస్తృత కార్యక్రమాలు నిర్వహించారు. అడిషనల్ డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేట్ గా ఉన్నప్పుడు 2 కోట్ల నిధులు ప్రత్యేకంగా కేటాయించటం వారికి కొత్తగూడెం మీద ఉన్న అభిమానానికి నిదర్శనం. వీరి అకాల మరణానికి డాక్టర్ కోటేశ్వరరావు ,డాక్టర్ కనకరాజు , న్యాయవాది రమేష్ కుమార్ మక్కడ్ , బిఎస్ ఎల్ రామచంద్రరావు ,జులుమాల రమేష్ పలువురు ప్రముఖులు విచారం వ్యక్తం చేశారు.

## నూతన సంవత్సర,శుభాకాంక్షలు తెలిపిన గారపాటి సూర్యనారాయణ దంపతులు..



**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్)** జిల్లా ప్రజలందరూ నూతన సంవత్సర వేడుకలను కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకొని సుఖశాంతులతో గడపాలని జిల్లా మాజీ దిశ కమిటీ సభ్యులు, ఫీడ్ దా నీడ్ సంస్థ చైర్మన్ గారపాటి సూర్యనారాయణ అనురాధ దంపతులు బుధవారం ప్రజలకు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజ లందరూ తోటి వారికి సహాయం చేసే గుణం అలవాటు చేసుకోవాలని కోరారు ప్రతి ఒక్కరూ సేవా మార్గంలో నడిచి మానవత్వాన్ని చాటుకోవాలని అన్నారు ఈ క్రమంలోనే తమ ఫీడ్ దా నీడ్ సంస్థ ద్వారా కరోనా విపత్తు సమయంలో ఆపదలో ఉన్న వారిని అక్కున చేర్చుకొని వందల మందికి ప్రతి మారుమూల గ్రామంలో నిత్యవసర సరుకులు ఆర్థిక సహాయాలను అందించి ఫీడ్ దా నీడ్ సమస్త ప్రజల సంస్థ లా గుర్తింపు పొందేలా ప్రజలకు సహాయ సహకారాలు అందించామని అన్నారు ఎదుటివారిని ఆదుకోవటంలోనే ఆత్మ సంతృప్తి ఉంటుందని ఈ దిశలోనే ప్రతి ఒక్కరూ కన్న తల్లిదండ్రులను ప్రేమ అభిమానాలతో చూసుకొని వారి ప్రేమను చోరుగోవాలని గారపాటి దంపతులకు కోరారు..

# పలు చర్చిలో నూతన సంవత్సర వేడుకలు








**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-** మండల కేంద్రంలోని పలు చర్చిలో మంగళవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. పెంతే కోస్తూ చర్చిలో , సులానగర్లో గల ఆర్.సి.యం చర్చిలో జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో జరిగిన వేడుకల్లో పాస్టర్ జి రాజు, రామ్ చందర్ లు, రెవరెండ్ ఫాదర్ తాళ్ల సుధాకర్ ప్రత్యేక ప్రార్థనలు చేసి కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో పెంతుకోస్తు చర్చి సభ్యులు చింత కనకరాజు, చింతా నరేష్, చింతా కోటేష్, చింత శ్రీరాములు, ఈసం రాధాకృష్ణ, వాసం భద్రయ్య, వాసం నరేందర్, కంగాల రాంబాబు, కంగాల వెంకటేశ్వర్లు, యువరాజు, మదర్, శ్యాం కుమార్, సోనెమ్మ, దేవమ్మ, అరుణ, మనీ, విజయశాంతి, భారతి, నీల, లూదియా, అవనిజ, సంధ్య కళావతి, అవంతిక, ఆర్సిఎం చర్చ్ సభ్యులు ఉండేటి ప్రసాద్, అంతోటి నాగేశ్వరరావు, ఉండేటి బసవయ్య, కొప్పుల ఫ్రాన్సిస్, కర్లపూడి సామ్యేల్, చింతమల్ల రాములు, కర్లపూడి బాబురావు, చింతమల్ల రాజు, అంతోటి రాకేష్ , వీరస్వామి, దామల్ల శశి, మెట్టు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమకారులది కీలక పాత్ర

### ఉద్యమకారులను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించింది
### 3న పాల్వంచలో టీజేఎస్ పార్టీ ప్లీనరీ
### విజయవంతం చేయాలని కోరిన గోపగాని శంకర్ రావు



**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్ )** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమకారులది కీలక పాత్రని తెలంగాణ జన సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా కోఆర్డినేటర్ గోపగాని శంకర్ రావు అన్నారు. మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కొరకు ఉద్యమకారులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడారని, ఉద్యమకారులు ఇచ్చిన స్ఫూర్తితో తెలంగాణలోని సబ్బండ వర్గాల ప్రజానీకం నాటి ఆంధ్రా పాలకుల వ్యతిరేక విధానాలను తిప్పికొట్టారన్నారు. ఒకానొక దశలో ఉద్యమాన్ని కెసిఆర్ నీరుగార్చే ప్రయత్నం చేశారని,ఆ సమయంలో ప్రొఫెసర్ కోదండరాం ఆధ్వర్యంలో జేఏసీ ని ఏర్పాటు చేసి జేఏసీలో [illegible] ఉద్యోగులు,నిరుద్యోగులు,మేధావులు,విద్యార్థులు,వివిధ కుల సంఘాల తో ఉద్యమాన్ని ముందుకు నడిపించారని తెలిపారు. కోదండరాం పర్యవేక్షణలో సకల జనుల సమ్మె,మిలియన్ మార్చ్,సాగర హారం నిర్వహించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ప్రజల గళాన్ని కేంద్ర ప్రభుత్వ దృష్టికి వెళ్లే విధంగా ఉధృతం చేశారన్నారు. అనంతరం జరిగిన పరిణామాలతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని,స్వరాష్ట్రం ఏర్పడిన అనంతరం పదేళ్లపాటు కల్వకుంట్ల చంద్రశేఖర రావు ముఖ్యమంత్రిగా కొనసాగి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని,ప్రశ్నించే వారిని అరెస్టులు చేయించి, దాడులకు పాల్పడ్డారన్నారు. నాటి కెసిఆర్ ప్రభుత్వంలో ఉద్యమకారులను పక్కన పెట్టారని,కమీషన్లకు కక్కుర్తి పడి రాష్ట్రాన్ని దివాలా తీయించారని మండిపడ్డారు. పదేళ్ల కెసిఆర్ నియంతృత్వ పోకడలకు వ్యతిరేకంగా తెలంగాణ జన సమితి పార్టీ ప్రొఫెసర్ కోదండరాం నేతృత్వంలో ఉద్భవించిందన్నారు. 2023 డిసెంబర్ లో జరిగిన ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఘోర ఓటమిని చవిచూసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు సముచిత స్థానం కల్పిస్తానని ఇచ్చారని,ఆ హామీని నేటికీ నెరవేర్చలేదని,కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులను పూర్తిగా విస్మరించిందన్నారు. టీజేఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమకారులను,ప్రజలను సంఘటితం చేస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ లో ఈ నెల మూడవ తేదీన కొమరం భీమ్ ప్రాంగణంలో పార్టీ ప్లీనరీని నిర్వహించబోతున్నామన్నారు. ప్లీనరీకి సంబంధించిన ప్రతులను విడుదల చేశారు. ఈ ప్లీనరీ సమావేశంలో భద్రాద్రి జిల్లాలో సీతారామ ప్రాజెక్టు మొదటి దశ నిర్మాణాన్ని పూర్తిచేయాలని, జూలూరుపాడు చర్ల మండలాల్లో ప్రభుత్వ డిగ్రీ,ఇంటర్ కాలేజీలలో ఏర్పాటు చేయాలని,జూలూరుపాడు మండలం పాపకొల్లు నుంచి కారేపల్లి మండలం చీమలపాడు రైల్వే స్టేషన్ వరకు బీటీ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టాలని రాష్ట్ర టీజేఎస్ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం తో చర్చించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లనున్నట్లు శంకర్ రావు తెలిపారు. 3న పాల్వంచలో జరిగే ప్లీనరీ లో మేధావులు, విద్యార్థులు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని గోపగాని శంకర్ రావు కోరారు. ఈ సమావేశంలో టీజేఎస్ వైరా నియోజకవర్గ కోఆర్డినేటర్ బట్టు రాజేందర్,మండల కోఆర్డినేటర్ రాచబంటి వెంకట నరసయ్య,రఘునాథపాలెం మండల కోఆర్డినేటర్ ఉన్నం సతీష్ కుమార్ పాల్గొన్నారు.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వాసికి గౌరవ డాక్టరేట్ ప్రదానం

### జెండర్ అండ్ ఈక్విటీ కోఆర్డినేటర్ అన్నామణికి గౌరవ డాక్టరేట్ ప్రదానం




**కొత్తగూడెం అర్బన్ ,సూర్య (మేజర్ న్యూస్ ) –** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యా శాఖలో జీ ఇ సి ఓ (జెండర్ అండ్ ఈక్విటీ కోఆర్డినేటర్) గా పని చేస్తున్న జీడీ .అన్నామణి కి సోషల్ సేర్వేస్ విభాగంలోగౌరవ డాక్టరేట్ పొందారు. సికింద్రాబాద్ ముషీరాబాద్ లోని సిటీ కల్చరల్ ఆడిటోరియంలో గత డిసెంబర్ నెల 29 తేదీన స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా ఫౌండేషన్ యన్ జి ఓ స్ఫూర్తి ఇంటర్నేషనల్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ ఏషియన్ వేదిక్ ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ అకాడమీ .స్ఫూర్తి కళా వేదిక ఆధ్వర్యంలో వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన వారికి ప్రముఖులచే గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు గా గూడూరి ఫౌండేషన్ ఫౌండర్ డాక్టర్ గూడూరి చిన్నా రెడ్డి,స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా ఫౌండేషన్ యన్ జి ఓ ఫౌండర్ లయన్డాక్టర్ ఆకుల రమేష్, వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ లయన్ డాక్టర్ సురభి శ్రీధర్ చేతుల మీదుగా అన్నామణి గౌరవ డాక్టరేట్ అందుకున్నారు . గత 20 సవత్సరాలుగా చేస్తున్న సోషల్ సర్వీసెస్ కి గాను డాక్టరేట్ రావడం తో విద్యా శాఖ సహోద్యోగులు అన్నామణి ని అభినందించారు.